ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 108 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 30 జులై 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ



కాంగ్రెస్ పార్టీపై నరేంద్ర మోదీ ఆగ్రహం

కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని స్పష్టీకరణ

పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పానన్న మోదీ

ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టడం శోచనీయమన్న మోదీ

సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి

కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు

ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం

**న్యూఢిల్లీ, జులై 29 (ప్రభాత ఉదయం)**

పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచాచరు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత,

..మిగతా 2లో



# హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చాలి

అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

నగర కాలుష్యంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు

**హైదరాబాద్, జులై 29 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చే లక్ష్యంగా రానున్న పాతికేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, కేబుల్ వ్యవస్థపై దృష్టి పెట్టాలన్నారు. ఓఆర్ఆర్ వరకు వారసత్వ కట్టాలను పరిరక్షించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. పాతబస్తీ మెట్రో పనులు వేగవంతం

..మిగతా 2లో

భూ వివాదం కేసులో

# రేవంత్ రెడ్డికి ఊరట

పెద్దిరాజు తదితరులు వేసిన పిటిషన్ తిరస్కరణ



**హైదరాబాద్, జులై 29 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్టానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధింన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు- సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు-, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ- స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

# యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు



లెక్కకు మించిన యూరియా ఎక్కడుంది

ప్రభుత్వం తక్షణమే జవాబు చెప్పాలి

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సున్నా


బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాట

జిల్లా పర్యటనలో కార్యకర్తల సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్

**ఖమ్మం, జులై 29 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్టానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాము చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తాడో చూడాలని రామచంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని..

..మిగతా 2లో



# కృష్ణమ్మ పరవళ్లు

ముువ్వన్నెల రంగుల్లో శ్రీశైలం డ్యామ్

**హైదరాబాద్, జులై 29 (ప్రభాత ఉదయం)**

కృష్ణమ్మ పరవళ్లు, మువ్వన్నెల రంగులతో శ్రీశైలం డ్యాం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శ్రీశైలం డ్యామ్‌కు వరద పెరడంతో ఎనిమిది గేట్లు ఎత్తారు. జూరాల సుంకేసుల నుంచి శ్రీశైలానికి 2,89,670 క్యూసెక్కులు వస్తుండగా 3,02,600 క్యూసెక్కులు బయటికి వెళ్తోంది. ఎనిమిది గేట్ల ద్వారా 2,16,885 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేలు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,397 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులుగా ఉంది.

# బిసి రిజర్వేషన్ల కోసం నిరాహార దీక్ష

4 నుంచి దీక్షకు దిగుతా

జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, జులై 29 (ప్రభాత ఉదయం)**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ .... 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందం కారణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని కవిత ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. తాము ఢిల్లీలో చేసే ధర్నాకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటు-న్నారు... ఇదేమైనా సత్రం భోజనమా ? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అఫీషియల్ గా అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఢిల్లీకి రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రభుత్వం లేఖలు రాయలన్నారు. పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా శూన్యం అని రిజర్వేషన్ల విషయంలో బీజేపీ తప్పించుకుంటోందని విమర్శించారు. బీజేపీ బీసీ సీఎం, బీసీ పీఎం అంటు-న్న బీజేపీకీ బీసీలపై చిత్తశుద్ధి లేదని కవిత ధ్వజమెత్తారు.



# ఎక్కడి చెత్త అక్కడే!

### మూడు రోజులకోసారి వీధులోకి వస్తున్న చెత్త సేకరణ వాహనాలు

### నిధులు లేక మరమ్మతులు నోచుకోని చెత్త సేకరణ వాహనాలు

### గద్వాల మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే మాకేం తెల్వదంటూ సమాధానం






గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 29(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రమైన గద్వాల మున్సిపాలిటీలో కొన్ని వార్డులలో చెత్త సేకరణ నిలిచిపోయింది. కొన్ని వార్డులలో చెత్త సేకరణ బండ్లు రాక ఇండ్లలోనే చెత్త సేకరణ అక్కడే పేరుకుపోతున్నది. ఎంతో ఘనమైన చరిత్ర గల గద్వాల పట్టణం పురపాలక సంఘం రోజురోజుకూ విస్తరిస్తోంది. పట్టణంలో ప్రతి రోజు చెత్త సేకరించి తరలించేందుకు పారిశుద్ధ్య కార్మికులు చర్యలు చేపడుతున్నారు. కాగా వ్యర్థాలను సేకరించే వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. రోజుల వ్యవధిలో మూలకు చేరుతుండటంతో పారిశుద్ధ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. మున్సిపాలిటీ మొత్తం 37 వార్డులుగా విస్తరించి ఉంది. ప్రతీరోజు చెత్త సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ వాహనాలు మరమ్మతులకు గురి కావడంతో పూర్తి స్థాయిలో సేకరణ జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణకు 19 ఆటోలు ఉండగా 17 మాత్రమే వినియోగంలో ఉన్నాయి. వీటితో పాటు మరో 7 ట్రాక్టర్లున్నాయి. పట్టణంలో రెండు చిన్న వార్డులకు ఒకటి చొప్పున, పెద్ద వార్డుల్లో ఒకటి చొప్పున చెత్త ట్రాక్టర్లను తిప్పుతున్నారు. వాహనాల కొరత కారణంగా కొన్ని వార్డుల్లో రోజు విడిచి రోజు చెత్త సేకరణకు వస్తున్నట్లు పలు వార్డుల ప్రజలు చెబుతున్నారు. కాగ గత రెండు నెలలుగా ఇంటింటికి చెత్త సేకరణ కు వస్తున్న వాహనాలు మూడు, నాలుగు రోజులకోసారి వస్తుండటంతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. చెత్త ఇండ్లలోనే చెత్త పేరుకపోవడంతో దుర్వాసన వస్తుందని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కాలనీవాసులు పేర్కొన్నారు.

#### పలుచోట్ల అధ్వానం...

గద్వాల మున్సిపల్ పరిధిలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను తొలగిస్తున్నప్పటికీ ప్రధాన రహదారుల వెంబడి దుకాణ దారులు, లాడ్జీలు ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపిస్తుందని స్థానికులు అంటున్నారు. కొందరు ఇష్టారాజ్యంగా వ్యర్థాలను రోడ్డుపై, మురుగు కాలువల్లో పడేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉదయం వేళల్లో చెత్త సేకరిస్తున్నప్పటికీ పారిశుద్ధ్య పేరుకపోతున్నదని పట్టణ ప్రజలు అంటున్నారు. చెత్తను రోడ్లపై వేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

#### నిధులు లేక మరమ్మతులు నోచుకోక...

గద్వాల మున్సిపాలిటీలో చెత్త సేకరణ కోసం ఒక్కోటి లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ ఆటోలు మూలకుపడ్డాయి. కొన్ని ఆటోలు చెడిపోవడం, మరి కొన్ని వాహనాల టైర్లు పాడవడంతో నిధులు లేక మరమ్మతులు చేయించడం లేదన్న అరోపణలు వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఆటోలు పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల పాత సామగ్రికి వేయాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాధనం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

#### క్రమం తప్పకుండా సేకరణ

చెత్త సేకరించే ఆటోలు కొన్ని మరమ్మతుకు గురైనప్పటికీ సేకరణ పూర్తి స్థాయిలో జరుగుతోం పట్టణంలో పారిశుద్ధ్యం లోపించకుండా అన్ని చర్చ తీసుకుంటున్నాం. చెత్త సమస్య ఉన్న ప్రాంతాల్లో ఉదయం, రాత్రి వేళల్లో వాహనాల ద్వారా సిబ్బంది సేకరిస్తున్నారు. వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడేయకుండా చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లో వేయాలి. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

**దశరథ్, గద్వాల మున్సిపల్ కమీషనర్**



## కూల్చిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని పునర్ నిర్మించడమే లక్ష్యం

### జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్‌పల్లి, జూలై 29 (ప్రభాత ఉదయం) బంజార హిల్స్ రోడ్ నెంబర్-12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. వరుసగా ఈ ఆలయానికి గడిచిన మూడు రోజుల నుంచి వివిధ హిందూ సంఘాలు హాజరై ఆలయ నిర్మాణానికి కదలి రావాలని పిలుపునిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కావ్య, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ సాగర్, జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ లతో కలిసి మంగళవారం కూల్చివేసిన ఆలయాన్ని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటారని అన్నారు. కానీ 30-40 సంవత్సరాల పైచిలుకు పూజలు అందుకుంటున్న ఓ ఆలయాన్ని పూర్తిగా కూల్చివేయడంతోపాటు విగ్రహాన్ని మాయం చేయడం ఎంతవరకు సమంజసం కాదని అన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలపై కట్టుబడి నాయకుని ఆదేశాల మేరకు శాంతియుతంగా ఆలయాన్ని సందర్శించి వెళ్లడానికి తాము వచ్చామని తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని న్యాయపరమైన పోరాటంలో తాము ముందుకు సాగుతామని ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందని త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, వేముల మహేష్, ఎన్. నాగేంద్ర, గడ్డం వీర, పులగం సుబ్బు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జహీరాబాద్ పార్లమెంట్ నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ చైర్మన్‌ల జాబితాలను మీనాక్షి నటరాజనుకు అందజేసిన బండి రమేష్

కూకట్‌పల్లి, జూలై 29 (ప్రభాత ఉదయం) జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్ ఉమ్మడి మెదక్ జిల్లాలకు సంబంధించి గ్రామ మండల జిల్లా స్థాయి కమిటీలో ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తు పూర్తి చేసింది. పార్టీ నామినేటెడ్ పోస్టులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లతో కూడిన జాబితాను జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సిద్ధం చేశారు. మంగళవారం గాంధీభవన్ లో ఎసిసి పరిశీలకురాలు రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ ల సమక్షంలో జరిగిన సమావేశంలో బండి రమేష్ ఈ జాబితాను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

**మొదటి పేజీ తరువాయి...**

అభివృద్ధి మాత్రం లేదని రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. ఇకపై బీజేపీ అడ్డా కాబోతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు. రాజకీయాల కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

## ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ

**మొదటి పేజీ తరువాయి...**

ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకోనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండి పోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని,స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది.



## పీఎం జాతీయ విద్యా విధానం 2025వ వార్షికోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

### పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

### బాక్సింగ్ పోటీలో బ్రాండ్ మెడల్ సాధించిన విద్యార్థి వైష్ణవినీ శాలువాతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే

వరంగల్ జులై 29 ,(ప్రభాత ఉదయం బ్యూరో): భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం 2025 విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు బాటలు వేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హసన్ పర్తి లో ప్రధానోపాధ్యాయురాలు ఎన్నంశెట్టి సుమాదేవి అధ్యక్షతన జరిగిన జాతీయ విద్యా విధానం 2025వ వార్షికోత్సవ సమావేశంలో శిలాఫలకాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యపరంగా మెరుగులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యను మలచడమే ఈ విద్యా విధానం ముఖ్య లక్షణం అని తాను దత్తత తీసుకున్న ఈ పాఠశాల పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హసన్ పర్తి జిల్లాలోనే అత్యుత్తమ పి యం శ్రీ పాఠశాలకు ఎంపిక కావడం తనకు చాలా గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ,అటల్ టింకరింగ్ ల్యాబ్ లను పరిశీలించారు. పాఠశాలల్లోని కంప్యూటర్ ల్యాబ్ కి ఫాల్ సీలింగ్, ఏసీల ఏర్పాటు, పాఠశాల డయాస్ పైకప్పు ఏర్పాటు అతి త్వరలో చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. గత పాలకుల నిర్లక్ష్యంతో విద్య వ్యవస్థ మొత్తం వెనుకబడ్డ పడిపోయిందని, మన ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య వ్యవస్థను గాడిలో పెడుతూ ఎక్కడ లేని నూతన టెక్నాలజీ తో విద్యను అందించాలనే సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన విషయం అందరికీ తెలిసిందే. విద్య పట్ల మక్కువ స్పోర్ట్స్ స్కూల్ కూడా మంజూరు చేశారని, ఆగస్టు 15వ తేదీ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారన్నారు. అనంతరం అండర్ 14 బాక్సింగ్ పోటీలో బ్రాండ్ మెడల్ సాధించిన విద్యార్థి వైష్ణవి నీ శాలువాతో సత్కరించారు. తదనంతరం పాఠశాల విద్యార్థి విద్యార్థినీలకు భోజనం తయారు ని పరిశీలించి నాణ్యమైన ఫుడ్ను అందించాలని వారికి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఎ. శ్రీనివాసరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎస్ రజిత, మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.చేరాలు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కె. కిరణ్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు టీ.తిరుపతి, మాజీ జడ్పిటిసి వింజమూరి వెంకటేశ్వర్లు, పెద్దమ్మ నరసింహారాములు, వీసం సురేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి...**

చేయాలని చెప్పారు. హైదరాబాద్‌కు ఐకానిక్‌గా మూసీ నదిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. హిమాయత్‌నగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ రివర్ ఫ్రంట్ పనులు వేగవంతం చేయాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని పర్యావరణ హితంగా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రస్తావించిన సీఎం అలాంటి పరిస్థితి హైదరాబాద్‌లో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలోని కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు. ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. నిర్మాణ రంగం నుంచి వ్యర్థాలు : పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖలన్నీ సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సీఎం తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నిర్మాణ రంగ వ్యర్థాలను నగరంలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీరు, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని ఆయన సూచించారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టాలను పరిరక్షించి వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు.



## మౌలిక వసతులు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటా

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, జూలై 29 (ప్రభాత ఉదయం) ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేజ్ 1 కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, హార్టికల్చర్ విభాగం, స్ట్రీట్ లైట్ అధికారులతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు అన్ని విభాగాలతో కలసి కాలనీ లో పర్యటించి ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ఆయన తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఎస్ ఎఫ్ ఐ వెంకట రమణ, స్ట్రీట్ లైట్ సుధాకర్, నరేష్, హార్టికల్చర్ దాసు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ




గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 29(ప్రభాత ఉదయం) పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, పాతబస్టాండ్ లో పలు ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులను, వాహనాలను తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా, తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు డ్రైవర్, హెల్పర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సులో పాఠశాల కాంటాక్ట్ నెంబర్, విండోలు, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సేఫ్టి కిట్, ఐడీ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, బస్సుల పై ఉన్న చలాన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. స్కూల్ బస్సులకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్, ఆర్ సి, ఇన్సూరెన్స్ అన్ని సర్టిఫికెట్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని సూచించారు. బస్సు డ్రైవర్లు తప్పని సరిగా డ్రైవర్ యూనిఫామ్ ధరించాలన్నారు. డ్రైవర్లు మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు. ఎవరైనా అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మేధో సంపత్తి హక్కుల సాధన కోసం పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

బుద్వేల్, జూలై 29(ప్రభాత ఉదయం) : పశు విజ్ఞానం లో మోధో సంపత్తి హక్కులు పొం దుకునే విధంగా పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని కనుగొవాలని పీవీ నర్సిం హ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర అన్నారు. రాజేం ద్రనగర్ లోని పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఆవరణలో గల రాజేం ద్రనగర్ పశు వైద్య కళాశాలలో మంగళవారం మోదో సంపత్తి హక్కుల పై తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సహయంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో డాక్టర్ శరత్ చంద్ర పాల్గొని ప్రసంగించారు. ఆస్తులు సంపాదించుకోవడం కంటే శాస్త్రవేత్తలు, నిపుణులైన విద్యార్థులు మేధో సంపత్తి హక్కులు సాదించే పరిశోధనలు చేసి సఫలీకృతులైతే చాలా మంచిదన్నారు. ఒక విజ్ఞానంపై మేధో సంపత్తి హక్కులు సాధించినట్లయితే తర తరాలు వారి పేరు గుర్తుండిపోతుందని. దాని ద్వారా మంచి లాభాలు కూడా ఉ ంటాయన్నారు. అంతకు మించి రైతాంగానికి మేలు చేసినవారమైనామన్న సంతోషం ఉంటుం దన్నారు. పశు వైద్య



సమావేశంలో మాట్లాడుతున్న పీ వీ నరసింహ రావు పశు వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర

విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ సాహిత్యమాంసం ఉత్పత్తులపై మేధో సంపత్తి హక్కులు సాదించారని, ఇది హర్షించదగ్గ విషయమన్నారు. వర్శిటీకి చెందిన అనేక మంది మేధో సంపత్తి హక్కుల సాధన కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఉదయం ప్రారంభ ఉపన్యాసంలో ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించిన వర్సిటీ డీన్ ఆఫ్ ప్యాకల్టీస్ డాక్టర్ ఉదయ్ కుమార్ మేధో సంపత్తి హక్కులు పూర్వ కాలం నుంచి ఉన్నాయని, అవి కొత్తవేమి కాదన్నారు. పశు వైద్య విశ్వవిద్యాలయంలో పీజీ, పీహెచ్ డీ చేస్తున్న విద్యార్థులకు మేధో సంపత్తి హక్కుల సాధన కోసం అవగాహన కల్పిం చడానికి ఈ ఒక రోజు సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులో 122 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారందరు మేదో సంపత్తి హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. విద్యార్థులు కనుగొనే విజ్ఞానం కొత్తదై ఉ ండాలని, ఇంతకు ముందు ఆ విషయాన్ని ఎవరు కనుగొనలేనిదై ఉండాలన్నారు. తాము కనుగొంటున్న విజ్ఞానం గురించి ఇప్పటి వరకు ఎలాంటి పబ్లికేషన్స్ లో కూడా వచ్చి ఉండకూడదన్నారు. ఆ విజ్ఞానాన్ని ఎప్పుడు ఉపయోగించినా ఒకే రకమైన ఫలితాలు వచ్చే విధంగా ఉండాలన్నారు. సదస్సులో విశ్వవిద్యాలయం నోడల్ ఆఫీసర్, పరిశోధన డైరెక్టర్ డాక్టర్ హరిక్రిష్ణ, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి, డాక్టర్ కల్పనా శాస్త్రీ. డాక్టర్ రాధిక, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 29(ప్రభాత ఉదయం)గద్వాల పట్టణంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీంనగర్ లోని సంతానవేణుగోపాల స్వామి దేవాలయం, నదీ అగ్రహారంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో పాముల పుట్టలో పాలు పోసిన భక్తులు నాగులమ్మ తల్లికి పంచదార, పళ్ళు నైవేద్యంగా సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. తమ కుటుంబాల్లోని పిల్లాపాపలను సల్లంగా ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి:

## ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, జూలై 29 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతనంగా నియమితులైన మహిళా నాయకురాళ్లు కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షురాలుగా నియమితులైన పలుగుచెరువు మౌనిక నరేందర్ మంగళవారం మహిళా కాంగ్రెస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షురాలు పుట్ట రమాదేవి తో కలసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, కష్టపడి పనిచేయాలని సూచిం చారు. పార్టీ కోసం కష్టపడే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత విద్యుత్, సబ్సిడీకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతు బందు, రైతు రుణమాఫీ లాంటి పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగుచెరువు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షురాలు పలుగు చెరువు మౌనిక నరేందర్


నాగ దేవత విగ్రహాల కు పాలాభిషేకం చేస్తున్న భక్తులు

# నాగదేవత విగ్రహాలకు పాలాభిషేకం చేసిన భక్తులు

బుద్వేల్, జూలై 29 (ప్రభాత ఉదయం) : నాగుల చవితి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో ఉన్న నాగదేవుళ్ల కు మంగళవారం భక్తులు పాలాభిషేకాలు చేశారు. నాగ దేవతను పూజించి భూమిపై ఎక్కడ సర్పం కనిపించిన వాటిపై దాడి చేయవద్దని సూచించారు. ఎవరికైన పాములు కనిపిస్తే వాటిని అడవి లో వదిలి స్వేచ్చ కలిపించాలన్నారు. నాగుల చవితి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ బస్తీలలో గల పాముల పుట్టల వద్ద మహిళా భక్తులు పూజలు చేశారు.

# నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

బుద్వేల్, జూలై 29 (ప్రభాత ఉదయం) : ఈ నెల 30న ఉదయం 11 గంటల నుంచి 12 గం టల వరకు రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు బి. క్రిష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోకి వచ్చే ప్రాంత ప్రజలు తమ విలువైన సూచనలు, సలహాలు 9959226135 కు తెలియజేయాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


మోహన్ రెడ్డి నగర్ లో పర్యటిస్తున్న జలమండలి అధికారులు

# మోహన్ రెడ్డి నగర్‌లో జలమండలి అధికారుల పర్యటన

బుద్వేల్, జూలై 29 (ప్రభాత ఉదయం) : ఇంటి పరిసరాలలోనే మురుగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థం, దోమలతో ప్రజలు సహజీవనం, అనారోగ్యం పాలవుతున్న ప్రజలు ఇదంతా మైలార్దేవుపల్లి డివిజన్ మోహన్ రెడ్డి నగర్, వెంకటేశ్వర కాలనీ, బాబుల్ రెడ్డి నగర్, మార్కం డేయనగర్ బస్తీల పరిస్థితి. ఇదే విషయాన్ని సోమవారం స్థానిక ప్రజలు రాజేంద్రనగర్ జలమం డలి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జలమండలి చీఫ్ జనరల్ మేనేజర్ నారాయణ, జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ మైలార్దేవుపల్లి డివిజన్ జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.రేణుక, మేనేజర్ అబ్దుల్ ఖదీర్, సూపర్వైజర్ లోక్ నాథ్ లు మంగళవారం మోహన్ రెడ్డి నగర్ పరిసర బస్తీలలో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. బస్తీలకు వచ్చిన అధికారులకు బీఆర్ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్. స్థానిక నాయకులు భగవాన్ దాస్ రాజు, మోసిన్, దానియా, ఆకాశ్, రాఘవేందర్ లు ధన్యవాదాలు తెలిపారు. కేవలం పర్యటనలతోనే సరిపెటవద్దని, పనులు కూడా చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ చూడాలన్నారు.

# 750 గ్రాముల నల్లమందు స్వాధీనం

బుద్వేల్, జూలై 29 (ప్రభాత ఉదయం) : రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మం గళవారం మద్యాహ్నం రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ పాండురంగానగర్ లో నల్లమ ందు ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ తో సమానమైన ఈ నల్లమందు మత్తు కోసం వాడుతారని తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ బృందం పాండురంగానగర్ లో నివాసం ఉ ంటున్న రాజస్థాన్ వాసి దినేష్ ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 750 గ్రాముల నల్లమందును స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ ఎక్కువ మొత్తంలో ఉంటుందని తెలిపారు. అతని నుంచి నల్లమందు తో పాటు ఒక బైక్, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం దినేష్ ను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.


పోలీసుల అదుపులో దినేష్



# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షరాలు పలుగు చెరువు మౌనిక

రాజేంద్రనగర్, జూలై 29 (ప్రభాత ఉదయం) మహిళా కాంగ్రెస్ బి-బ్లాక్ అధ్యక్షులు పలుగుచెరువు మౌనిక నరేందర్ , కాంగ్రెస్ మహిళా నియోజకవర్గం అధ్యక్షురాలు పూట్ట రమాదేవి లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని ఆఫీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీకి కష్టపడి పని చేసేవాళ్లను పార్టీ కచ్చితంగా గుర్తిస్తుందన్నారు . నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం చేయాలని సూచించారు.మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ ప్రెసిడెంట్ పలుగుచెరువు మౌనిక నరేందర్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.


క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న జలమండలి సిజిఎం నారాయణ

# మంచినీటి, డ్రైనేజీ సమస్యలుపరిష్కరిస్తాం

## జలమండలి సర్కిల్ 4 సిజిఎం నారాయణ

రాజేంద్రనగర్, జూలై 29(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జలమండలి సర్కిల్ 4 సిజిఎం నారాయణ తెలిపారు. మంగళవారం రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తెలుసుకునేందుకు ఆయన జీఎం సాయి లక్ష్మి, డీజీఎం జోహార్ అలీ, రేణుక ల తో కలిసి పర్యటించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు . క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి అంచనాలు రూపొందించి పరిశీలించేందుకు స్థానిక అధికారులు పనిచేస్తారన్నారు. ఈ పర్యటనలో మేనేజర్ ఖాదర్, సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా భవ్య కావడి యాత్ర

చార్మినార్, జూలై 29(ప్రభాత ఉదయం) భాగ్యనగర్ కావడి సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా 28వ భవ్య కావడి యాత్ర జరిగింది. మమాజుమ్లా పాతక్ వద్ద ఘన్సీబజార్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నితీశ్ అగర్వాల్ ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేసి యాత్రకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు .సంఘం ప్రెసిడెంట్ మా ంగేరాం తాయల ప్రతినిధి పంకజ్ వర్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు మాదే అధికారం

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోట, జూలై 29(ప్రభాత ఉదయం) రాబోయే పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దీమ వ్యక్తం చేశారు. మంగళవారం కొత్తకోట మండలంలో ని కానాయిపల్లి గ్రామంలో నూతన ప్రాథమిక పాఠశాల ఏర్పాటు మరియు కొత్తకోట పట్టణంలోని బిపిఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ్,లక్ష్మి,షాదీముబారక్, రైతు భరోసా, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలిసి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ మాట్లాడుతూ కొత్తకోట మండలంలో ఒక వెయ్యి 18 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మూడే మూడు పథకాలను అమలు చేశారని అంతే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడంమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం. ఆరోగ్యశ్రీ పథకానికి పది లక్షల వరకు వర్తింపజేశామని, పేద ప్రజలకు సన్నబియ్యాన్ని ఇస్తూ రైతు భరోసా, రైతు రుణమాఫీ, తొమ్మిది రోజులు తొమ్మిది వేల కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ చేసి రైతులను ఆదుకున్న ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వం అని చెప్పారు. బి ఆర్ఎస్ నాయకులు పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని దోచుకుని పోతే వాటికి అప్పులు కట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పయనంలోకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో కెసిఆర్ ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని చెప్పారు. సొంత కుటుంబంలో పంచాయతీ తెంపుకోలేనోడు మళ్ళీ రాష్ట్రాన్ని ఉద్ధరిస్తానని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ పై ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడేళ్లు అయినా 30ఏళ్లయిన బి ఆర్ఎస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తి లేదని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కొత్తకోటకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేశారని మాట్లాడుతున్నారని ఆడపిల్లలకు 10 ఏళ్ల కాలంలో స్కూల్ భవనాన్ని కట్టించా లేదని బాత్రూం లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటి యాభై లక్షలతో స్కూల్ పనులు వేగవంతం చేస్తున్నామని ఆరు నెలల్లో భవనాన్ని పూర్తి చేసి 350, మంది ఆడపిల్లలకు మౌలిక వసతులతో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో విద్య, వైద్యంపై పెద్ద ఎత్తున సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. కొత్తకోటలో ఆరు పడకల ఆసుపత్రిని 1996లో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిందని గత పాలకులు ఆసుపత్రిని పట్టించుకునే పాపాన పోలేదని, కొత్తకోటలో 50 పడకల ఆసుపత్రిని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. రెండోసారి అధికారంలోకి కాంగ్రెస్ వస్తుందని. స్థానిక ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ బిజెపి. పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకుంటే అభివృద్ధి పనులను అడ్డుకుంటారని లోకల్ బాడీ ఎన్నికలో సర్పంచ్, ఎంపీటీసీ , జెడ్పిటిసి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ



విశ్వనాథ్,మార్కెట్ యాడ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మున్సిపల్ కమిషనర్ సైదయ్య,తాసిల్దార్ వెంకటేశ్వర్లు, పీజే బాబు, బోయెజ్, బీచుపల్లియాదవ్, మేస్త్రి శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, వేముల శ్రీనివాసరెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కానాయపల్లి ముంపు బాధితుల సమస్యలు త్వరలో పరిష్కరించి గ్రామ తరలింపు చేపడతాం: ఎమ్మెల్యే జిఎంఆర్

### నిర్వాసితులకు న్యాయం చేసిం శంకర సముద్రం కుడి కాలువ నుండి 12 గ్రామాల 8వేల ఎకరాలకు సాగు నీరు

వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 29(ప్రభాత ఉదయం) రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా, అన్ని సౌకర్యాలతో విశాలంగా కానాయపల్లి పునరావాస కేంద్రం మండల ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కానాయపల్లి పునరావాస కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేసారు.అదేవిధంగా పునరావాస కేంద్రంలో వడ్డెర కమిటీ హాలు, యాదవ కమిటి హాలు, హమాలి కమిటీ హాలు ఒక్కోటి రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న భవనాలకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంతో పాటు కెనాల్ పనులు సైతం పూర్తి అయినప్పటికీ 10 సంవత్సరాల్లో కానాయపల్లి గ్రామ నిర్వాసితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు, ప్రాజెక్టు ద్వారా సాగు నీరు ఇవ్వలేక పోయారని గత పాలకులను విమర్శించారు.తాను ఎన్నికల సందర్భంగా గెలిచాక నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు



ముందుగా నేడు సకల సౌకర్యాలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామం నుండి పాఠశాల దూరం అయినందున కానయపల్లి గ్రామం తరలించే వరకు విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానాయపల్లి పాఠశాలను జిల్లాలోనే ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దడం జరుగుతుందని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా త్వరలోనే కానాయపల్లి నిర్వాసితులకు ప్లాట్లు ఇచ్చి వారికి రావాల్సిన నష్ట పరిహారం సైతం ఇప్పించి ప్రస్తుతం ఉన్న స్థలం నుండి గ్రామాన్ని పునరావాస కేంద్రానికి తరలించడం జరుగుతోందన్నారు. శంకర్ సముద్రం ప్రాజెక్టు నుండి కుడి కాలువ ద్వార 12 గ్రామాల్లోని 8 వేల ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ శిథిలావస్తలో ఉన్న కానాయపల్లి ప్రాథమిక పాఠశాలను పునరావాస కేంద్రంలో కొత్తగా నిర్మించిన భవనంలోకి ఈ రోజు మార్చడం జరిగిందని ఇందుకు సహకారం అందించిన దేవరకద్ర శాసన సభ్యులకు కృత్ఞతలు తెలియజేశారు. కానాయపల్లి పాఠశాలలో ఎ.ఐ కంప్యూటర్ విద్యను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంత మంచిగా, విశాలంగా ప్రాథమిక పాఠశాల జిల్లాలో ఎక్కడా లేదని కొనియాడారు. పాఠశాలలో 129 మంది విద్యార్థులు, 6 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. శంకర్ సముద్రం నిర్వాసితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటానని తెలిపారు.పాఠశాల ఆవరణలో శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, మాదాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పి. ప్రశాంత్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కృష్ణా రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరాలు ఎంతో దోహదం

కొత్తకోట, జూలై 29 (ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ఆవరణలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించి, అనంతరం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు, శానిటేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు శానిటేషన్ కిట్లను పంపిణీ చేసి, తదనంతరం వనమహోత్సవం లో భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖలో పెంచిన సర్వీస్ చార్జీలు వెంటనే తగ్గించాలి

### ఏఐఆర్ టిడబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి జాజాల రుద్ర కుమార్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి , జూలై2(ప్రభాత ఉదయం) కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు వేరువేరు కావని రెండు ప్రభుత్వ లు కార్పొరేటర్ అనుకూల మైన చట్టాలను చేస్తూ కార్మికులను డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేసే చట్టాలు చేస్తున్నాయని అదే పద్ధతిలో తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖలో సర్వీస్ ఛార్జీలు పెంచడంలి లివాహనదారులకు,డ్రైవర్లకు చాలా నష్టదైకమని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ 12వేల రూపాయలు ఆటో డ్రైవర్ల చేయలేదని , అలాగే కేంద్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదు కానీ కొత్త చట్టాలను అమలు చేస్తూ వాహన దారులను ఇబ్బందుల గురి చేస్తుంది . భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ ( ఏఐఆర్ టి డబ్ల్యూఎఫ్ ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ తెలియజేశారు.



## జనగామ పట్టణంలో శిధిలావస్థలో ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి

### సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

జనగామ,జులై 29 (ప్రభాత ఉదయం): జిల్లా కేంద్రంలో జనగామనుండి సిద్దిపేట హైవే మీద బ్రిడ్జి మధ్యలోని రైల్వే ట్రాక్ ఇరువైపులా మెట్ల దారిని పరిశీలించి అక్కడి దారుణ పరిస్థితిని వివరిస్తూ వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం జనగామ పట్టణంలో మధ్యన ఉన్న రైల్వే లైన్ వల్ల వాహనదారులకు ప్రయాణికులకు రాకపోకలకు రైలు గేటు పడ్డప్పుడు ఇబ్బందులు కావడం అలాగే ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఘటనలు అనేకం ఉండటం వల్ల ఆనాటి ప్రభుత్వం నెహ్రూ పార్క్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ముందు చూపుతో బ్రిడ్జి నిర్మాణం చేసిందని తెలిపారు.నాటు నుండి నేటి వరకు 40 సంవత్సరాలు గడిచిన బ్రిడ్జికి కనీస మరమ్మత్తులు కూడా ఇప్పటివరకు చేయలేదని దీని ఫలితంగా ఎక్కడికక్కడ పెచ్చులూడి పడుతున్నాయి పగుళ్లు కూడా పట్టిందని అన్నారు ముఖ్యంగా బ్రిడ్జి మధ్యలో రైల్వే లైన్ కు ఇరువైపులా మెట్ల దారి ఏదైతే ఉందో దాని చుట్టూ ఉండే రైలింగ్ కూలిపోయింది కనీసం ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎప్పుడు పెచ్చులు ఊడి క్రింద నడిచే ప్రజల పైన వాహనదారుల పైన పడే ప్రమాదం ఉందని తెలిపారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులను బ్రిడ్జి తనిఖీ నిర్వహించి మరమ్మత్తులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా గారిని కోరుతున్నామని తెలిపారు.లేకుంటే ఈ విషయం ప్రజలలో చర్చ జరిపి ప్రజల్ని సమీకరించి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నయకులు మంగ మల్లేశం రమేష్ బూడిది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం

### స్కానింగ్ సెంటర్‌లపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి

### వైద్యాధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి...

### కమిటీని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, జులై 29(ప్రభాత ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం-1994 పై నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డిసిపి రాజమహేంద్ర నాయక్ లు వైద్యాధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లిఖార్జున రావు వివరిస్తూ...జిల్లాలో 30 స్కానింగ్ సెంటర్ లు పనిచేస్తున్నాయన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, బోర్డ్ ప్రదర్శించక పోయినా, వాటిపై స్కానింగ్ ధర లు పేర్కొనక పోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. అంతేగాక స్కానింగ్ సెంటర్ లో మొదటి సారి తప్పు చేస్తే 10వేల జరిమానా తో పాటు 1సంవత్సరం జైలు శిక్ష, రెండవసారి తప్పు చేస్తే 50 వేలు జరిమానా 3 సంవత్సరం లు జైలు శిక్ష, మూడవసారి తప్పు చేస్తే 2లక్షలు జరిమానా తో పాటు 5సంవత్సరం లు జైలు శిక్ష ఉంటుందని తెలియజేసామన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్ లపై పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ అధికారులు నిఘా పెంచాలన్నారు.ప్రధానంగా పాలకుర్తి వంటి మారుమూల ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు.ఆయుర్వేదిక్ మందులు విక్రయాలలో వైద్యులు ఉండాలని, అనుమతి పొందాలన్నారు.గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్ వైద్యులు స్కానింగ్ సెంటర్ లలో విధులు నిర్వహించాలన్నారు.ప్రతి ఒక్కరికి ఒక రిపోర్ట్ ఫామ్-ఎఫ్ ద్వారా ప్రతి నెల 5వ తేదీన అందజేయాలన్నారు. స్కానింగ్ వివరాల నివేదికలను ఆన్లైన్ చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఎంసిహెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్, టిబి ప్రాజెక్టు ఆఫీసర్ కమలహాసన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణకుమారి, ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి పూజలు

కొత్తకోట జూలై 29(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణం లోని మహిళలు పెద్ద ఎత్తున నాగుల పంచమి పర్వదినాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణం లోని భవాని దేవాలయం , రామాలయం , కోట్ల హనుమాన్ దేవాలయం , వీర బ్రహ్మంగారి దేవాలయాలలో నాగుల పంచమి సందర్భంగా పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణమాసంలో చవితి , పంచమి రెండు రోజులు వస్తుంది. ఈ రోజులలో ప్రజలు నాగదేవతా విగ్రహాలకు నాగులపుట్టలో పాలు పోసి నాగదేవతలను పూజిస్తారు. నాగుల పంచమి రోజు పూజలు చేసిన వారికి సంతానం లేని వారికి సంతానం కలగడం , పెళ్లి కాని వారికి పెళ్లి జరగడం ఆరోగ్యంగా ఉండటం తో పాటు సర్ప దోషాలు, కాలసర్ప దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం . ఈ పూజ ద్వారా సుఖశాంతులు కలుగుతాయని, వ్యాధి భయాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

## ప్రేమ పేరుతో యువతిపై అత్యాచారం..బంధువు అరెస్ట్



శంషాబాద్,జులై29 (ప్రభాత ఉదయం) ప్రేమపేరుతో యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.శంషాబాద్ ఆర్జీఐ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం...కర్ణాటక రాష్ట్రంలోని ఉమ్నబాద్ ప్రాంతానికి చెందిన వీరయ్య కొన్ని రోజుల క్రితం తన బంధువైన డిగ్రీ చదువుతున్న యువతిని ఓ వివాహ వేడుకలో చూసిన బంధువు ఆమెపై మనసుపడ్డాడు.ఆమెపై మనసు పడ్డ వీరయ్య ప్రేమిస్తున్నానని నిత్యం వెంటపడి తనను ప్రేమించే విధంగా చేసుకున్నాడు.తనను ప్రేమిస్తుండడంతో యువతి అతనితో చనువుగా ఉండేది.ఇదే అదనుగా ఆమెను ఏకాంతంగా కలిసి మాట్లాడుకుందామని మాయమాటలు చెప్పి ఈనెల 22న శంషాబాద్ లోని ఓలాడ్జికి తీసుకెళ్లారు.అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో నివాసం ఉండే ఆ యువతి ప్రవర్తనలో తేడా రావడంతో కుటుంబ సభ్యులు అనుమానం వచ్చి నిలదీశారు.దీంతో ఆ యువతి జరిగిన విషయం కుటుంబ సభ్యులకు తెలిపింది.ఆదివారం శంషాబాద్ లోని ఆర్జీఐ పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపారు.



ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశం లో పాల్గొన్న జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

## ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ, జులై 29(ప్రభాత ఉదయం): హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తో కీలక సమీక్షా సమావేశంలో పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమీక్ష సమావేశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా లో పార్టీ బలోపేతంపై చర్చించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ స్థాయిలో పార్టీలో సమన్వయం, బూత్ స్థాయి వరకు పార్టీని శక్తివంతం చేసే అంశాలపై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు. పార్టీని ప్రజల మధ్య మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారని కొమ్మూరిప్రతాప్ రెడ్డి తెలిపారు.



## విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలి

### ఏ.ఐ.ఎఫ్.డి. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

వరంగల్ జూలై 29 (ప్రభాత ఉదయం బ్యూరో ): ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో సర్వేలు నిర్వహించడం జరూగుతుంది. అందులో భాగంగా మంగళవారం వరంగల్ కృష్ణ కాలనీ హై స్కూల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. వర్షాకాలంలో వర్షం కురిస్తే ,చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొలబోయిన రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608